జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం | 07 | ఆగస్టు | 2025 | పేజీలు: 13



### లక్షల సంఖ్యలో
# వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జల, విద్యుత్, రవాణా, శుభ్రత, ఇతర మౌలిక ఏర్పాట్లు చేయాలి**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా జ్యోతి): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రావిరాల గ్రామంలో జరుగుతున్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల సందర్భంగా వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జల, విద్యుత్, రవాణా, శుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలు సమర్థంగా అందుబాటులో ఉండేలా అధికార యంత్రాంగం పని చేయాలి," అని స్పష్టం ..మిగతా 2లో

### వసతి గృహాలలో భోజనం విషయాల్లో
# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**పిల్లల చదువుపై వార్డెన్లు బాధ్యత వహించాలి**

**బాలికల హాస్టల్స్‌లో తల్లిదండ్రులు తప్ప ఎవరిని అనుమతించకూడదు**

**వైద్య బృందం హాస్టల్స్ ను విజిట్ చేసి హెల్త్ చెకప్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** జిల్లా లో ఉండే అన్ని వసతి గృహాలు, రెసిడెన్సీ యల్ గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన, మైనారిటీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్ల తో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశములో అయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడత గా మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేరు పనులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు, తర్వాత ఫోటోలు ..మిగతా 2లో

### ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు
# ఎల్లప్పుడూ ఉంటాయి

**శివరాం పల్లి లోని బాబా రాందేవ్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ సర్కిల్ శివరాంపల్లిలోని బాబా రాందేవ్ సంకీర్తన మందిరం నూతన కమిటీ ఏర్పడడంతో బుధవారం ఆలయానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆలయ కమిటీ ..మిగతా 2లో

# ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**18వ డివిజన్ వీరబ్రహ్మేంద్ర కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ఇండ్లలోని వ్యాపార సముదాల్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ ..మిగతా 2లో

## ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి

మొదటి పేజీ తరువాయి...

సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడ్డ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి



మొదటి పేజీ తరువాయి...

చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆలయ కమిటీ వారిని సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం ఆలయానికి భక్తులు ఎక్కడెక్కడినుండో సుదురా ప్రాంతాల నుండి వస్తారు కాబట్టి వారికి ఎలాంటి ఇబ్బందులు కాకుండా త్రాగునీరు వాహనాల పార్కింగ్ ఇక్కడ అంశాలను అన్ని పరిగణలోకి తీసుకొని భక్తులకు ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కవితా ఇంద్రారెడ్డి అందరిని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం ,మున్సిపల్ అధ్యక్షులు జెల్లల లక్ష్మయ్య,,మాజీ ఎంపిటిసి లింగం సురేష్,ప్రభాకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ఆగస్ట్ 6, (ప్రజా జ్యోతి):** జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుండి హౌసింగ్ విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు ఎంపీడీఓలతో డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు పెండింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు కేటాయింపు ఇవ్వడానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని అన్నారు. విద్యుత్ సంబంధిత పనులతో పాటుగృహ సముదాయాలలో నీటి సరఫరా సంపుల నిర్మాణాన్ని పూర్తి చేసి, 15 రోజుల్లోగా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పిడి హౌసింగ్, విద్యుత్, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి నాయక్, విద్యుత్ అధికారులు, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## వసతి గృహాలలో భోజనం విషయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

పంపించాలి. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూఫ్ లీకేజీ, టై లెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు , వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులకు అధికారులు స్క్రూటినీ చేసి ప్రణాలికలు సిద్దం చేయాలన్నారు. సమస్య ఎక్కడ ఉందో అధికారులు హాస్టల్స్ ను విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. పిల్లలు వారి తల్లి తండ్రులను వదలి చదువు కోసము హాస్టల్ కు వస్తారని, ఎలాంటి సమస్య రాకుండ భోజనం విషయం లో చాలా జాగ్రత్త లు పాటించాలని,మెనూ ప్రకారం భోజనం తయారు చేసేటప్పుడు నాన్యత ప్రమాణా లు పాటించాలని, పోషకహారము అందించాలని ఆదేశించారు.




కె జి బి వి లు, హాస్టల్ లో పిల్లల చదువు పై హాస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాలని, విద్యార్థుల చదువు లో ఉత్తీర్ణ త, హాజరు శాతం పై అరా తీశారు. బాలికల వసతి గృహాల్లో తల్లి తండ్రులను తప్ప ఎవ్వరిని కూడా అనుమతించ రాదని, అధికారుల కు ఆదేశించారు.వైద్య బృందాలు ప్రతి హాస్టల్ ను విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలనీ వైద్య అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి ,డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సంక్షేమ అధికారులు కమలాకర్ రెడ్డి, ఉపేందర్, జిల్లా వైద్యాదికారి లలితా దేవి, సివిల్ సప్లయ్ అధికారి సుదర్శన్, మైనార్టీ అధికారి రాజేశ్వరి , ఎస్సీ, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి వేయాలి

మొదటి పేజీ తరువాయి...

జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ వీరబ్రహ్మేంద్ర కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత



లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికీస్ డాన్స్ అకాడమీ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ పరిధిలోని మీర్పేట్ సమీపంలో ఆర్ఎన్.రెడ్డి నగర్లో డాన్స్ అకాడమీ ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ చక్కటి శాస్త్రీయ సంగీతంతో కూడిన డాన్సులు చిన్నారులకు 5 సంవత్సరాల వయస్సు నుండి ఆపైన వారికి చక్కటి నృత్యం శిక్షణ ఇవ్వబడుతుందని విక్కీ సంస్థ తెలియజేశారు ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కటి కళలతో కూడిన డాన్స్ నేర్పిస్తామని ఆ సంస్థ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ నక్క రంజిత్ గౌడ్ డాన్స్ మాస్టర్స్ పాల్గొన్నారు

## రోగనిరోధక శక్తిని బలోపేతానికి అనువైన సమయం పాఠశాల

**అంకురా ఆసుపత్రి వైద్య నిపుణులు**

**బంజారాహిల్స్,ఆగస్టు6(ప్రజాజ్యోతి) :** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి పాఠశాల ప్రవేశ వయస్సులో (4 నుండి 6 సం”) మధ్య పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు (డిటిపి) మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంగా డా అంజుల్ దయాల్ (సీనియర్ కన్సల్టెంట్ మరియు డైరెక్టర్ పిడియాట్రిషన్ ఇంటెన్సివ్ కేర్ అంకురా హాస్పిటల్ ) మాట్లాడుతూ శిశువులుగా వున్నప్పుడు ఇవ్వబడిన ప్రాథమిక టీకాలు ప్రాథమికంగా రక్షణను అందిస్తున్నప్పటికీ, డిఫ్తీరియా, కోరింత దగ్గు మరియు పోలియో వంటి వ్యాధులకు యాంటీబాడీ స్థాయిలు పిల్లలు పాఠశాలకు వెళ్లే వయస్సు వచ్చే సమయానికి గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో తేలిందన్నారు. జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ప్రకారం, 6, 10 మరియు 14 వారాలలో మూడు డిటిపి మోతాదులను, తరువాత 16 నుండి 24 నెలలకు బూస్టర్‌ను భారత ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. అదనంగా, బాల్యంలో రెండు పాక్షిక మోతాదుల పోలియోను సూచించబడింది. అయితే, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) బలమైన సిఫార్సులు ఉన్నప్పటికీ, 4 నుండి 6 సంవత్సరాల బూస్టర్ డోస్ తరచుగా మిస్ అవుతోందన్నారు. పాఠశాలలోకి అడుగు పెట్టటమంటే సామాజికంగా చురుకైన వాతావరణంలోకి ప్రవేశిస్తున్నట్లే . ఈ దశలో, సిఫార్సు చేయబడిన బూస్టర్‌తో వారి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం వల్ల మన సమాజాలలో ఇప్పటికీ వ్యాపించే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి వారిని రక్షించడంలో సహాయపడుతుంది. ఇది పాఠశాలల్లో వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది”అని అన్నారు. ఇమ్యునైజేషన్ ప్రయాణంలో 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ ఒక కీలక మైలురాయి. సకాలంలో టీకాలు వేయడం అనేది మన పిల్లలను ఆరోగ్యంగా ఉంచగల అత్యంత నమ్మదగిన మార్గాలలో ఒకటి అని అన్నారు.

## బషీరాబాద్ మండలంలో జూనియర్ కళాశాలను, కస్తూర్బా హాస్టల్, బాలికల ఉన్నత పాఠశాల సందర్శించిన తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్

**బషీరాబాద్ ఆగస్టు06 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కార్యదర్శి జగదీష్, బషీరాబాద్ మండల్ బిసియువజన సంగం యూత్ ప్రెసిడెంట్ షేక్ సైబాస్ కలిసి జూనియర్ కళాశాలను, కస్తూర్బా హాస్టల్, బాలికల ఉన్నత పాఠశాల సందర్శించడం జరిగింది.నూతనంగా ఈ సంవత్సరం ఏర్పాటైనటువంటి జూనియర్ కళాశాలలో గదులు లేక ఒకటి రెండు గదుల్లోని ఎంపీసీ, బైపీసీసీ, సీఈసీ, హెచ్ఎసి, ఎం ఎల్ టి, వీటికి సంబంధించిన సబ్జెక్ట్స్ గదులు లేక ఒకే దగ్గర బోధించడం జరుగుతుందని, టాయిలెట్స్ లేక







బాలికలకు ఇబ్బందిగా ఉందని అధ్యాపకులు తెలపడం జరిగింది.కస్తూర్బా హాస్టల్లో వెళ్లి చూడగా అక్కడ మధ్యాహ్న భోజనం, వంట గదులు, మెనో ప్రకారంగా భోజనాలు వండుతున్నారా లేదని విద్యార్థులకు అడిగి తెలుసుకోవడం జరిగింది. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారా సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది మధ్యాహ్న భోజనం పరిశీలించి భోజనం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ జూనియర్ కాలేజీకి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తరగతి గదులను మంజూరు చేయాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు , విద్యార్థులకు టైం ప్రకారంగా ఆర్టీసీ బస్సులు వచ్చేటట్లు చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు,ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్యానాయక్ ఉపాధ్యాయులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు..

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, ఆగష్టు 06 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా,ఉద్యమమే ఊపిరిగా జీవించిన, ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం పరిగి పట్టణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవి తోపాటు శ్రీనివాస్, కృష్ణ, మల్లేష్ , మిట్టకోడూర్ మాజీ ఎంపిటిసి మాణిక్యం, బషీర్, బాలల, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు



**బొంరాస్ పెట్ ఆగస్టు 6 ప్రజాజ్యోతీ:** బొంరాస్ పెట్ మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గాల తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఏంటి వేడుకలు నిర్వహించారు. ఉద్యమ సమయంలో తాను చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ, తాను కలలుగన్న తెలంగాణ అభివృద్ధి దిశలో సాగాలని , తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ వెంకన్న గౌడ్, వివిధ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**బషీరాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీవో తిరుమల స్వామి అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంలో ఎంపీఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలిగేత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతి పరిచి రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆశ్చర్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మహనీయునికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని అన్నారు. వారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం మరువలేనిది అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన



ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ విజయ్ కుమారి,సీనియర్ అసిస్టెంట్ షేరా□న్, కంప్యూటర్ సిబ్బంది శ్రీను, భార్గవ్ రెడ్డి, నవీన్ ,పంచాయతీ కార్యదర్శులు,మాజీ సర్పంచ్ బీమాప్ప, శివ,ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో సుష్మా స్వరాజ్ పాత్ర కీలకం

**బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు**

**చేవెళ్ల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాత్ర కీలకపాత్ర పోషించాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. సుష్మ స్వరాజ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో తమ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి పార్టీ నాయకులు స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ను మరి ఏదో పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అధికారికంగా కార్యరూపం దాల్చేందుకు పార్లమెంట్లో సుష్మ స్వరాజ్ పాత్ర కీలకమన్నారు. అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సుష్మ స్వరాజ్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల రూరల్ అధ్యక్షులు శ్రీకాంత్ బీజేపీ నాయకులు శర్వలింగం,జై శంకర్ చీరశ్రీనివాస్ కుంచం శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ అశోక్,మధుసూదన్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి , శ్రీనివాస్ ,శివ గౌడ్ ,ప్రవీణ్ రెడ్డి , మధుకర్ రెడ్డి రవి, శంకర చారి ,పాగా వెంకటేష్ ,బాల్ రెడ్డి గోవర్ధన్, కృష్ణమోహన్ ,గణేష్ , ప్రకాష్ దామోదర్,యధయ్య ,రాఘవేందర్ రెడ్డి, రమేష్, జై సింహా రెడ్డి, రాఘవేందర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# యువకుడిపై దాడి

**బషీరాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** తాండూర్ లోని సాయిపూర్ కాలనీకి చెందిన సయ్యద్ ఫజల్ యువకుడిపై కొందరు దాడికి పాల్పడ్డారు ఇట్టి సంఘటన విషయంపై ఎస్ఐ నుమన్అలీ తెలిపిన వివరాల ప్రకారం,తాండూర్ లోని సాయిపూర్ కాలానికి చెందిన సయ్యద్ ఫజల్ తండ్రిసయ్యద్ ఘనీ, వయసు 25 సంవత్సరాలు అనే వ్యక్తి తేదీ5న సమయం అందాజ రాత్రి 10:30 గంటల సమయంలో అతను బైక్ స్పెండర్ ప్లస్ మీద బషీరాబాద్ నుంచి తాండూర్ కు వెళుతుండగా, మార్గమధ్యలో హెచ్పి గ్యాస్ గోడౌన్ – బషీరాబాద్ వద్ద కొంతమంది వ్యక్తులు సయ్యద్ ఫజల్ ను అడ్డగించి కత్తులు మరియు రాడ్లతో అతడిపై దాడి చేసినారు. వెంటనే సయ్యద్ పజిల్ అక్కడి నుంచి బషీరాబాద్ లోని తన బంధువు అయిన సయ్యద్ అంజద్ ఇంటికి రాగా, వాళ్లు సయ్యద్ పజిల్ ను అంబులెన్స్ ద్వారా తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. అట్టి దాడిలో అతడికి ఎడమ వైపు ముఖము మీద, నుదిటి మీద, కుడి చేతి వేళ్ళ భాగంలో మరియు ఇతర భాగాలలో రక్త గాయాలు అయ్యాయి. నాలుక భాగంలో కూడా రక్త గాయలు కావడంతో అతడు మాట్లాడలేకపోతున్నాడు కావున అతని కుటుంబ సభ్యులు తాండూరు గ్రామానికి చెందిన 8 మంది అనుమానాస్పద వ్యక్తులు పేర్లు అతడికి చెప్పగా అందులో సయ్యద్ ఫజల్ నలుగురిని గుర్తించినాడు,వాళ్ల పేర్లు వినోద్, మురళి, చిన్న మురళి, ఇర్ఫాన్ వీరందరూ కూడా తాండూర్ కి చెందినవారు.ఇట్టి విషయంపై బషీరాబాద్



గ్రామానికి చెందిన సయ్యద్ అంజద్ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి నుమాన్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6(ప్రజా జ్యోతి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకిల్, బొమ్రాజ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ఆదర్శనీయం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06( ప్రజా జ్యోతి):** ప్రొఫెసర్ శంకర్ జీవితం ఆదర్శనీయమని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి, నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని కోరారు.

# నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో మాక్ పోలింగ్,

**విద్యార్థులలో ఎలక్షన్ జోష్,**

**విద్యార్థులకు ఓటింగ్ పై అవగాహన,**

**ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు,**

**పాఠశాల అధ్యక్షులుగా ఇంతియాజ్,**



**ధారూర్ ఆగస్ట్ 06(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు.విద్యార్థులు ఎలక్షన్ లో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్ పోలింగ్ లో పాల్గొన్నారు.ఓటు హక్కును వినియోగించుకొని ఎందుకు విద్యార్థులు బారులు తీరారు.



నామినేషన్ దాఖలు చేయడం బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం ఓట్లు లెక్కింపు ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రం జారిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.( పేరణ శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణక్లబ్ అధ్యక్షులు పాఠశాలలో ఎలక్షన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెంటర్ తుల్జప్ప,మెంటర్ రాజేం దర్, మెంటర్ మహేశ్వరి ఎలక్షన్ నిర్వహిం చారు.ఈ ఎలక్షన్ లో నాలుగవ తరగతి,ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఓటు హక్కు వేయగా ధరణికి 09 ఓట్లు రాగా ఇంతియాజ్ కు 28 ఓట్లు రాగా ఇమ్రాన్ కు 13 ఓట్లు రాగా ఇంతియాజ్ 09ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థి ఇంతియాజ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురంగపల్లి అశోక్ ఉపాధ్యాయ బృందం యాదమ్మ ,అరుణ,సరిత,అరుణ,శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ తుల్జప్ప,రాజేందర్ ,మహేశ్వరి, అభినందించారు.



## ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోవింద్ చారీ,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్ గుప్త, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్,రమణ, శ్రీనివాస్, సుభాష్ రాథోడ్, కుటుంబరావు,నర్సింహా, సత్యనారాయణ,మహేష్ చారీ,అశోక్, మహేందర్ సింగ్,నవీన్,నరేందర్,సుధాకర్ చారీ, వెంకట్ రాములు, సుగుణరావు, మోహన్ రావు, కుమార్ మహిళలు కళ్యాణి,లక్ష్మి,ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేయాలి తెలంగాణ పాఠ్యపుస్తకాల లోచరిత్ర చేర్చాలి

**కాంగ్రెస్ నాయకులు అఖిలభారతరాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6(ప్రజా జ్యోతి)** జగదీర్ గుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ క్యాంపు కార్యాలయంలో ప్రజా యుద్ధనౌక ఉద్యమకారుడు గద్దర్ అన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న సామాజిక ఉద్యమ నాయకుడని పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గ వర్గాలు మైనార్టీల కోసం మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడి తన పాటలతో ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమకారుడు గద్దర్ అన్నా, అన్నారు ఫాసిస్ట్ ప్రభుత్వం, కాల్చిన తుపాకు గుండ్లను వెన్నుముకలో పెట్టుకొని కూడా ప్రజా ఉద్యమాల కోసం పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని అన్నారు గద్దర్ అన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలని గద్దర్ అన్న చరిత్రను పాఠ్యపుస్తకాలు చేర్చి విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు గద్దర్ అన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ అడ్వకేట్ సాయి పూజ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులు సత్యలక్ష్మి సుశీల జయమ్మ మంగ ఎరుకల జ్యోతి సుజాతగణేష్ తదితరులు పాల్గొని ఘనంగా వర్ధంతి నిర్వహించారు

# మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జయంతి వేడుకలు

**ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన**


**ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ 91 వజయంతిని పురస్కరించుకోని మహేశ్వరం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ జయశంకర్ ఆశయసాధన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని నడిపించడంలో కీలకపాత్రపోషించి, తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన ఆచార్య జయశంకర్ చేసిన సేవలు ఆదర్శనియమని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కోల్పోతున్ననీళ్లు, నిధులు, నియామకాలు సాధించడానికి ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమకారుడిగా, అధ్యాపకుడిగా అనేక ఆటుపోట్లును ఎదుర్కొని రాష్ట్రంసాధించే వరకు నినాదం విడువని మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సకల జనుల ఉద్యమ స్పూర్తిని ప్రజల్లోరగిలించి ప్రతి ఒక్కరూ తెలంగాణ కోరకు ఉద్యమించేలాతన జీవితాన్ని అంకితం చేసినపోరట యోధుడని కొనియాడారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందనమాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్చేసిన కృషి మరువలేనిదని, తెలంగాణరాష్ట్ర ఆకాంక్షనుప్రపంచానికి చాటితన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతుడన్నారు. పుట్టుకమీది, చావు మీది బతుకంతా తెలంగాణదని జయశంకర్ మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫరూఖీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్. డాక్టర్ జహెదా బేగం, డాక్టర్ శ్రీహరి రెడ్డి , శ్రీదేవి, డా. గోపాల్ ఫర్హత్ నజ్నీన్, చెన్నోజీ,డాక్టర్ ఉపేందర్, కుమార్, సునీత, సన్నీ, సురేష్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డులో నారెన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిజాంపేట్ ప్రగతి నగర్ నివాసులు కాశబోయిన శివశంకర్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జితయ్య, నాయకులు ఉట్ల శ్రీహరి, నిరుడి గణేష్, సంజీవ్, రవి, క్రిష్ణ, నరేష్, మరియు నాయకులు, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం 06-08-2025న శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జయశంకర్ చిత్ర పటానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమమనంతరం కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుడుతూ. .. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమకారులు,తన తుది శ్వాస వరకు అహర్నిశలు తెలంగాణ కొరకై తపించిన మహానుభావులు జయశంకర్ ని ఆయన జీవితం ఎంతో ఆదర్శప్రాయమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు,రాగం జంగయ్య యాదవ్,దార్గుపల్లి నరేష్,అంజమ్మ ,జగదీశ్, ఆకుల యాదగిరి,శామ్లెట్ శ్రీనివాస్ మధు,అజీమ్, ఖాదర్ ఖాన్,వెంకట్ రెడ్డి,సురేష్,తాహెర్ ,బురాన్ ,బాలామని తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**షాద్ నగర్,అగస్టు 06(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ పట్టణంలో బుధవారం పార్టీలకు అతీతంగా నాయకులు ,ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని విగ్రహాలకు నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర



వెలకట్టలేనిదని గుర్తు చేశారు . తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు.

## కామ్రేడ్ అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 6(ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి అయోధ్య నేడు ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని వారి మృతికి సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున నివాళులు అర్పిస్తున్నమని అన్నారు. ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా,నీకచ్చిగా,పార్టీ పై ఎనలేని ప్రేమను కలిగి నిత్యం పార్టీ,ప్రజల కష్టాలను తీర్చడానికి కుటుంబం కన్నా సమాజ శ్రేయ్యాసే మిన్నగా భావించి నిరంతరం ప్రజలతో కలిసి పోరాటాలు చేసేవరని అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే లోటు కాకుండా పార్టీకి,ప్రజలకు, ప్రజా ఉోద్తమాలకు తీరని లోటని అన్నారు. వారికీ జిల్లా సమితి తరపున జోహార్లు అర్పిస్తు,వారి కుటుంబానికి సానుభూతుని తెలియచేస్తునమ్మని అన్నారు.

## కామ్రేడ్ అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**





**కుత్బుల్లాపూర్ ఆగష్టు 6(ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి అయోధ్య నేడు ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని వారి మృతికి సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున నివాళులు అర్పిస్తున్నమని అన్నారు. ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా,నీకచ్చిగా,పార్టీ పై ఎనలేని ప్రేమను కలిగి నిత్యం పార్టీ,ప్రజల కష్టాలను తీర్చడానికి కుటుంబం కన్నా సమాజ శ్రేయ్యాసే మిన్నగా భావించి నిరంతరం ప్రజలతో కలిసి పోరాటాలు చేసేవరని అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే లోటు కాకుండా పార్టీకి,ప్రజలకు, ప్రజా ఉద్తమాలకు తీరని లోటని అన్నారు. వారికీ జిల్లా సమితి తరపున జోహార్లు అర్పిస్తు,వారి కుటుంబానికి సానుభూతుని తెలియచేస్తునమ్మని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో చనిపోయిన గూడ అంజనేయులు విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబానికి . 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదే విధంగా, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ ఎల్ఐసి అడ్వైజర్ రూ. 5 వేల రూపాయలు అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంద్రాతి పాండు గౌడ్, పోలే పోగు మురళీమోహన్, రొయ్యల అంజయ్య, ఎద్మ హరికిషన్ రెడ్డి, గూడ మల్లేష్, తిమ్మగళ్ళ ఆంజనేయులు, యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులతో జాగ్రత్తలు పాటించాలి

**షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి**

**జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం**



**నందిగామ, ఆగస్ట్ 05(ప్రజాజ్యోతి):** నులిపిరుగులతో జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈనెల ఆగస్టు 11 వ తారీకు న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి ఫరూక్ నగర్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు మరియు అంగన్వాడి సూపర్వైజర్లకు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శిక్షణ కార్యక్రమాన్ని షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెంది పరాన జీవులు అని, ఇవి మూడు రకాలు అని. ఎలిక పాములు నులిపురుగులు కొంకి పురుగులు అని చెప్పారు.

నులిపురుగులు పిల్లలు ఆరు బయట వట్టి కాళ్లతో ఆడుకొనుటవలన, చేతులు కడుక్కోకుండా ఆహారము భుజించుటవలన, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన, మరియు అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం వలన సంక్రమిస్తాయని జే. శ్రీనివాసులు తెలియజేశారు. నులిపురుగులు పిల్లల కడుపులో ఉండడం వలన రక్తహీనత, పోషకాలలోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు ఆందోళన, కడుపు నొప్పి, వికారము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారికి ఆల్బెండజోల్ మాత్ర మ్రింగించినట్లైతే, పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తుంది అని, పోషకాల గ్రహతను మెరుగుపరుస్తుందని, వీటి వలన పిల్లల్లో ఏకాగ్రత, విద్యను నేర్చుకోగల సామర్థ్యంను, పని సామర్థ్యాన్ని పెంచుతుందని, పర్యావరణంలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందని జె.శ్రీనివాసులు తెలియజేశారు. తదుపరి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 11 వ తారీఖున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో మరియు కాలేజీలోని 1 నుండి 19 వయసు గల విద్యార్థులందరికీ ఆల్బెండెడ్ జోల్ టాబ్లెట్ల ను మ్రింగించాలని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరముల విద్యార్థులకు ఆఫ్ టాబ్లెట్ క్రష్ చేసి వాటర్ లో కలిపి తాపాలని చెప్పారు, 2 నుండి 3 సంవత్సరముల విద్యార్థులకు ఒక టాబ్లెట్ పౌడర్ చేసి వాటర్ లో కలిపి తాపాలని తెలియజేశారు. 4 నుండి 19 సంవత్సరం గల విద్యార్థులకు ఒక ఆల్బెండజోల్ టాబ్లెట్ ను నమిలి మ్రింగమనీ చెప్పాలని తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను ఒకేరోజు అన్ని స్కూళ్లలోని విద్యార్థులకు మ్రింగించడం వలన ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని అరికట్టవచ్చని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్య అధికారి డాక్టర్ రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ,

అమృత, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, లింగం రవికుమార్ మరియు ఫరూక్ నగర్ మండలంలోని అన్ని , ప్రైవేటు స్కూల్ ల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# డోయన్స్ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికి కృషి పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీ లో ముంపు సమస్య పరిష్కారాని కై నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ డో యన్స్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని,ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షకాలం లో చెరువు నిండి లోతట్టు కాలనీ లు ముంపుకు గురి అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,



వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేల చూడలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,వరద నీటి కాల్వ నిర్మాణం పనుల వలన ప్రజలకు సాంత్వన చేకూరునని, కాలనీ వాసులకు పెద్ద ఉపశమనం లభించునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.డోయన్స్ కాలనీ లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తామని, రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శిరీష,డిఈ ఆనంద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ డోయన్స్ కాలనీ వాసులు లింగారెడ్డి,నర్సింహ రెడ్డి,ప్రకాష్, రామకృష్ణ,అనంత రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగే విధంగా

# అవగాహన కలిగించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు నిర్వహించాలని, వీలైనంత వరకు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రజలలో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు నందు జిల్లాలోని అంద రూ ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, ఎమ్ ఎల్ హెచ్ పి లతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్బంఘ కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి వైద్యాధికారి ఎమ్ ఎల్ హెచ్ పి అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి , జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు , టీబీ నియంత్రణ కార్య క్రమాల అమలు గురించి సమీక్షించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న వివిధ రిపేరు పనుల గురించి నాణ్యంగా పనులు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 87 ఆరోగ్య ఉప కేంద్రాలలో పనులు నాణ్యంగా జరిగే విధంగా చూడాలని, మూడు నెలల్లో పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశిం చారు. జిల్లాలో శిశు మరణాలు లేదా మాతృ మరణాలకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.



ఈనెల ఆగస్టు 11 న నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆల్బెండ జోల్ మాత్రలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కల్లెక్టర్ హర్ష్ చౌదరి, అడిషనల్ కలెక్టర్ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, పంచాయతి రాజ్ ఈ ఈ ఉమేష్, డాక్టర్ పవిత్ర వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు తదితరలు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు

### చేతులు కలిపిన భారతీయ రైల్వేలు, ఇండోఫాస్ట్ ఎనర్జీ

### హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ లలో కేంద్రాలు

### 25 రైల్వే స్టేషన్లలో 80 స్వాపింగ్ స్టేషన్ల ఏర్పాటు



**హైదరాబాద్, ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి) :** దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ అయిన ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజం అయిన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీ లతో 50-50 జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వామ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్‌లోను, మరో 24 హైదరాబాద్ డివిజన్‌లోను ఉన్నాయి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్‌కు తోడ్పాటు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగ పడనుంది. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం గర్వకాం ణం అన్నారు. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం అన్నారు. తద్వారా మెరుపువేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చున్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) ఆర్.గోపాలకృష్ణన్ మాట్లాడుతూ దక్షిణ మధ్యరైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో గొప్ప ముందడుగని అన్నారు.

## హైదరాబాద్ బాలుడికి ఎన్ ఆర్ ఐ ఆర్థిక సహాయం.







**కుత్బుల్లాపూర్ ఆగష్టు 6(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో యలమర్తి గురు రాఘవేంద్ర తండ్రి యలమర్తి వాసు, 7వ తరగతి చదువుతున్న బాలుడికి (ఎన్ ఆర్ ఐ )సూరపనేని కృష్ణ ప్రసాద్ 20,000 వేల రూపాయలు పెద్ద మనసు తో ఆర్థిక సహాయం చేయడం జరిగిగింది. నల్ల జైకన్ స్కూల్ లో 7వతరగతి చదువు తున్న రాఘవేంద్ర అనే అబ్బాయి తండ్రి చిన్న చితక పనులు చేసి కుటుంబం పోషిం చు కుంటున్నాడు, కొడుకు చురుకుగా చదువు కుంటున్నాడు అని తన సంపాదన కుటుంబ పోషణ కె సరిపోతున్నది అని మథన పడుతున్న తండ్రిని చూసి,, అమోఘ నరేంద్ర, అంచి నరేంద్ర, యం. రవి మిత్రులు చోరవతో సూరపనేని కృష్ణప్రసాద్ తో సంప్రదించి 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయించడం జరిగింది. ఈసందర్బంగా అబ్బాయి తండ్రి కన్నీటి పార్వంతం అయ్యారు సహాయం చేసిన వారు చల్లగా ఉండాలి ఆవేదన వెళ్ళబుచ్చారు

## గుంతల రోడ్డుతో తరచుగా రోడ్డు ప్రమాదాలు

### మరమ్మతులు చేపట్టాలంటూ మాజీ కార్పొరేటర్ తిరుమల్ రెడ్డి విజ్ఞప్తి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** విజయ వాడ జాతీయ రహదారి హయత్ నగర్ డివిజన్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న నేతాజీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి జిహెచ్ ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ కు విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ పాత గ్రామంలో కొన్నిచోట్ల రోడ్లు గుంతల మయంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఏ.ఈ,డి,ఈ లు దెబ్బతిన్న రోడ్డున పరిశీలించి మరమ్మతులు చేపట్టాలన్నారు.

## ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి) :** సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామి ఐన హైదరాబాద్‌కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ గత నెల 31 జరిగిన బోర్డు సమావేశ ఆర్థిక వృద్ధి రేటు ఫలితాలను బుధవారం ప్రకటించింది. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో టైటాన్ ఇంటెక్ 42.6 శాతం పిఎటి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. రూ.4.5 కోట్ల పరిశోధన, అభివృద్ధి మూల ధనీకరణను ప్రకటించినట్లు తెలిపారు. కంపెనీ నికర అమ్మకాలు రూ.4.97 కోట్లుగా నమోదయ్యాయని, ఇది ఆర్థిక సం. 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో రూ.4.82 కోట్లుగా ఉందని తెలిపారు.

## ఫలహారం బండి ఊరేగింపులో పాలగొన్న జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జన్మభూమి కాలనీ లో జోగిని నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పలహారంబండి ఊరేగింపు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ కిషన్ తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. శ్రావణ మాసంలో తెలంగాణ అనేక గ్రామాల్లో ఎల్లమ్మ, పోషమ్మ తల్లులను కొలవడం బోనాలు సమర్పించడం ఆనవాహితి. ఇందులో భాగంగా జిల్లా గణేష్ నేత బుధవారం ఎలమ్మబండ ప్రాంతంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తు అమ్మవారి కృప మన అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి, మహేష్, రవీందర్, వెంకటకృష్ణ, సుధాకర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయ శంకర్, సుశ్వస్వరాజ్ చిత్ర పటా లకు నివాళులు

**ఘట్ కేసర్, ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి)** మలిదశ తెలంగాణా సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ సుష్మ స్వరాజ్ వర్ధంతులను పునస్కరించుకొని బి. జె పి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసం అవుషాపూర్ లో పూల మాలలు వేసి నివాళులర్పించారు,

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించిన మహేశ్వరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శాంతి శ్రీ




**మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా జ్యోతి)** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధి లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించటం జరిగిందని మహేశ్వరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శాంతి శ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ శాంతి శ్రీ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సరైన పోషకాహారాన్ని అందిస్తుందని చను పాలల్లో విటమిన్లు మాంసాకృతులు, కోవ్వులు మిశ్రమం ఉంటుందని తల్లిపాలు బిడ్డ జీర్ణ వ్యవస్థకు ఎలాంటి సౌకర్యాన్ని కలిగించవు మొదటి ఆరు నెలలు ఎలాంటి ఫార్ములా లేకుండా ప్రత్యేకంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లిపాలు తాగే పిల్లలకు చెవి




ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ వ్యాధులు, అతిసారం మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని బాల్యంలో తల్లిపాలు తాగిన పిల్లల ఐక్యూ స్థాయి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము ,అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని తల్లికి బిడ్డకు మధ్య అనుబంధాన్ని పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ దంపతులను సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మార్వో సైదులు , ఎంపీడీవో శైలజ రెడ్డి, సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవిమెయిన్ లైన్ సపోర్ట్ కరెంటు తీగల నుండి కాపాడండి

### నడిరోడ్డులో ఉన్న 33 కెవి మెయిన్ లైన్ సపొట్టు కరెంటు తీగలను తొలగించి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడండి



**కేశంపేట ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ ప్రక్క వీధిలోని నడిరోడ్డుపై ఉన్న 33%ఖ౦% మెయిన్ లైన్ సపోర్ట్ కరెంట్ తీగలను తొలగించాలని విద్యుత్ అధికారులను కోరుచున్నారు లేని పక్షంలో విద్యుత్ సబ్ష్టేషన్ ఎదుట ఆందోళన చేపడుతామని కేశంపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ సబ్ స్టేషన్ పక్కనే ఉన్న మెయిన్ లైన్ సపోర్ట్ విద్యుత్ తీగలను తొలగించకుండా వైనం చూస్తున్నారు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం శోచనీయం విద్యుత్ అధికారులకు గతంలో జరిగిన ప్రమాదాల గురించి ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప ప్రమాదాల భారీ నుండి కాపాడడం లేదు రాత్రి వేళలో వృద్ధులు బైక్ చోదకులు చిన్నపిల్లలు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది నడిరోడ్డు పై ఉన్న మెయిన్ లైన్ సపోర్ట్ వైర్లకు షాట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం కూడా ఉంది అలాగనే జరిగితే చాలామంది ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అని విద్యుత్ అధికారులకు విన్నవించిన చెవిటివాని ముందు శంకు దినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ విద్యుత్ తీగలను వెంబడే తొలగించి ప్రమాదాల భారీ నుండి కాపాడాలని అధికారులను ప్రజా ప్రతినిధులను కాలనీవాసులు కోరుతున్నారు

## కామ్రేడ్ అయోధ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** విజయవాడ జాతీయ రహదారి సూర్యాపేట వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య ఘటన స్థలంలోనే మృతి చెందారు, ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సిపిఐ ప్రధాన కార్యదర్శి అజ్మీర్ నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు లో పలు ప్రజా ఉద్యమాలు నడిపిన నేత భద్రాద్రి పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన బాధితులకు అండగా పోరాటాలు చేసిన పేదల నాయకుడు,రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు గా కమ్యూనిస్ట్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే కాకా నల్లగొండ లో ప్రత్యేక పాత్ర పోషించాడని ,ఆయన మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మెట్టు సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా,జిల్లా మండల పార్టీ నాయకులు యేశాల నర్సింహా, బి ఓ సి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్,సైదులు ముదిరాజ్, దాసరి కుర్మయ్య, మాసయ్య,ఆవుల యాదిరెడ్డి,శంకర్ నాయక్, శ్రీధర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు!

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు**

**రంగారెడ్డి జిల్లా డీఈవో సుశింధర్ రావు**

**మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ లను ప్రారంభించిన డీఈఓ సుశింధర్ రావు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రంగారెడ్డి జిల్లా డిఈఓ సుసిందరావు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పిఎంశ్రీ లో భాగంగా ఏర్పాటు చేసిన సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, స్థానిక నాయకులతో కలిసి బుధవారం రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశింధర్ రావు ప్రారంబి ంచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని ఉద్దేశం అన్ని స్కూళ్ల కన్నా భిన్నంగా లైబ్రరీ స్పోర్ట్స్ ప్రయోగ శాలలో ఎక్కువ ప్రయోగాలు చూపించా లన్నారు. స్పోర్ట్స్ లో కూడా ఒక అబ్బుల గా ఉండాలని ఉద్దేశమే పిఎం శ్రీ కాన్సెప్ట్ అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ ప్రైమరీ స్కూళ్లలో వసతులు లేకుంటే వారికి కూడా ఈ అవకాశాలు కల్పించాలని ఉద్దేశం అన్నారు. పీఎం శ్రీ స్కీం ఐదు సంవత్సరాలు ఉంటుందని ఈ స్కీం కింద ఉన్న స్కూళ్లకు ఐదు కోట్ల నిధులు వస్తాయన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని పాఠశాలలో వసతులు కల్పించి మంచి ఉత్తీర్ణత సాధించా లన్నారు.. ఈ పథకం కింద మణికొండ పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు సంఘ సేవకులతో కలిసి ప్రారంభించడం చాలా సంతోషం అన్నారు. అందరి సహకారం ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు పదివేల అడ్మిషన్లు పెరిగిపోయాయని, అత్యధికంగా మణికొండ పాఠశాలలో 1400 మంది విద్యార్థులు ఉన్నార న్నారు. ఈరోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం ఉత్తీర్ణత శాతం పెంచడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్, బాల్ రెడ్డి, లక్ష్మి శ్రీ, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీరాములు యాదవ్,పద్మారావు, శివరామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు అరుణకుమారి, అనిత, రజని, శివరాం, రవీందర్ రెడ్డి, వెంకటప్ప, శ్రీదేవి, రజిని, విజయ్ కుమార్, నిర్మల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జీవితం స్ఫూర్తిదాయకం

**ఎంపీడీవో రాధా రాణి**



**యాచారం, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు, ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలన్న ఆవశ్యకతను గుర్తించి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని మేల్కొల్పిన మహనీయుడు జయశంకర్ అని ఎంపీడీవో కొనియాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను గుర్తించి రాష్ట్ర ఉద్యమానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత. సూపరిండెంట్ శైలజ, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా పని చేయాలి

**రావిర్యాల చెరువు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన**

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా జ్యోతి)** పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా పని చేయాలని







మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రావిర్యాల చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా, వేగంగా పనులను పూర్తి చేసి చెరువును ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఈ అభివృద్ధి కార్యక్రమాలు భావితరాలకు గుర్తుండిపోయే విధంగా ఉండాలి," అని ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధ్యక్షులు జెల్లల లక్ష్మయ్య, ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, మాజీ ఎంపిటిసి లింగం సురేష్,ప్రభాకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**కేశంపేట ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని బొదనంపల్లి గ్రామ శివారులో 11 కె వి ట్రాన్స్ఫార్మర్ తీగలకు తగిలి ప్రమాదవశాత్తు ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది భోదునంపల్లి గ్రామానికి చెందిన ఎదిరి ఆంజనేయులు వ్యవసాయ పొలంలో కట్టేసిన ఎద్దు రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై మృతి చెందినట్లు బాధితుడు ఆంజనేయులు తెలిపారు వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదానికి గురైనట్లు ఆంజనేయులు ఆరోపించారు ట్రాన్స్ఫార్మర్ను ఎత్తు లేపి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు కాడెద్దు మృతి చెందడంతో లక్ష పదివేల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలిపారు నష్టపోయిన బాధి రైతుకు ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు కోరుతున్నారు

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య మరణం పార్టీకి తీవ్ర నష్టం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య గారు రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం విప్లవ ఉద్యమానికి తీవ్రమైన నష్టమని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు .బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ చిన్ననాటి నుండే విప్లవద్యమానికి ఆకర్షితులై విద్యార్థి ఉద్యమం నుండి తన రాజకీయ జీవితం ప్రారంభం చేసి అనేక పోరాటాలలో పాల్గొని జైలుకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయని, ఒక మంచి నిబద్ధత కలిగిన నాయకుడిని విప్లవ పార్టీ కోల్పోవడం బాధాకరమని ఆయన తెలిపారు.అయోధ్య లాంటి నాయకుడిని సిపిఐ పార్టీ కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన ఆవేదన చెందారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓరుగంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం, బుద్ధుల జంగయ్య, రామకృష్ణ, పల్నాటి యాదయ్య, బాతరాజు, నరసింహ, యాదగిరి, నరసింహారెడ్డి, రియాజ్, మండల కార్యదర్శి నర్రగిరి, కందుకూరు మండల కార్యదర్శి రాజు, జిల్లా సమితి సభ్యులు స్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతి, నాయకులు వినోద్, శివ, తేజ ,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన శక్తి పంపులు



**అమీర్ పేట్,ఆగస్టు6(ప్రజాజ్యోతి) :** శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్, జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాన వ్యవసాయ రాష్ట్రాలలో సుమారు 25శాతం మార్కెట్ వాటాతో పిఎం కుసుమ్ పథకాన్ని ముందుకు నడిపిస్తున్నా మన్నారు. ఆగస్టు నాటికి సంస్థ ఆర్డర్ బుక్ సుమారు రూ. 1,350 కోట్లుగా ఉందన్నారు. ముఫ్త్ బిజిలి యోజన వంటి ప్రభుత్వ చొరవల మద్దతుతో రూఫ్‌టాప్ సోలార్ విభాగం కూడా ఆకర్షణను పొందుతోంది. ఈ రంగంలో మా ప్రయత్నాలతో పాటు, మేము మా అడుగుజాడలను చురుకుగా విస్తరిస్తున్నాము. దేశీయ, పారిశ్రామిక మరియు ఈవి విభాగాలు. మా ఎగుమతి వ్యాపారం కీలకమైన వృద్ధి లివర్‌గా కొనసాగుతోంది, గత నాలుగు సంవత్సరాలుగా 25శాతం సిఏజిఆర్ ను అందిస్తోందన్నారు. విజయవంతమైన ప్రాజెక్టులు మరియు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌తో, ఈ విస్తరణను కొనసాగించగల సంస్థ సామర్థ్యంపై నమ్మకంగా ఉన్నామన్నారు సంస్థ ప్రతినిధులు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 06(ప్రజా జ్యోతి):**తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి వెన్నంటి నిలిచిన విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచనలత మాట్లాడుతూ.. జయశంకర్ జీవిత ఆదర్శాలను, తెలంగాణకు చేసిన సేవల కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలోని పాత్ర, తెలంగాణ ఉద్యమానికి టార్చబేరేర్ గా నిలిచిన విషయాలను ప్రస్తావించారు. గ్రామీణ అభివృద్ధి, ప్రాంతీయ గౌరవం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ నమ్మిన సత్యం న్యాయం విద్య ప్రాంతీయ సాధికారత వంటి విలువలను ఆచరణలోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు,అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్, డా. ఎం.ఏ. మాలిక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఎ. కవిత, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం



### ప్రోటోకాల్ పాటించకుండా రేషన్ కార్డుల పంపిణీ

### వేల సంఖ్యలో దరఖాస్తులు చేస్తే అర్హులను పక్కన పెట్టి కాంగ్రెస్ వారికే కార్డుల పంపిణీ

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తామంటూ సామాన్య ప్రజలందరినీ మోసం చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా రామచంద్ర నగర్ సర్కిల్ కాటేదాన్లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజలకు సంక్షేమ పథకాల పేరిట మభ్యపెట్టడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని ఆయన విమర్శించారు .సంక్షేమ పథకాలను కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పంచుకుంటూ సామాన్య ప్రజలకు మొండి చేయి చూపారని ఆరోపించారు .మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే కనీసం స్థానిక డివిజన్ కార్పొరేటర్ అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన వెంట ఉన్న వారికే ప్రాధాన్య తను ఇస్తూ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు వచ్చి రేషన్ కార్డులను పంపిణీ చేసినప్పుడు కనీసం ప్రోటోకాల్ ప్రకారం తనకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 21737 వేల మంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకుంటే కనీసం 347 లబ్ధిదారులకు కూడా రేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు

.రేషన్ కార్డుల పంపణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తల సమావేశంలా నిర్వహించ ుకోవడాన్ని తీవ్రంగా విమర్శించారు .

కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని,అందరినీ

సమన్వయం చేసుకొని ప్రభుత్వంపై బీజేపీ తరపున పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

# బీజేవైఎం కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్

**కుమ్మరి జితేందర్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమి తులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్,బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్, కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి చేతుల మీదుగా నియా మక పత్రాన్ని స్వీకరించడం జరిగింది ,కొండా పూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ మాట్లాడుతూ...బీజేపీ సిధాంతం ఆదర్శాలకు నీతీ, నిజయితీ,నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో, వ్యవరిస్తానని డివిజన్ లోని బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను సమన్యాయం చేస్తూ,డివిజన్ లోని యువత, స్థానిక ప్రజలు ఎదురుకుంటున్న సమ స్యలపై పోరాటం చేస్తాని మాట ఇస్తూ, నా పైన



నమ్మకం ఉంచి,నాకు బాధ్యతను ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ కి, గంగుల చంద్రశేఖర్ యాదవ్ కి, గంగళ రాధాకృష్ణ యాదవ్ కి,డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ కి,కైతాపురం జితేందర్ కి,బీజేవైఎం నాయకులు తోట్ల భరత్ కుమార్ కి,పిల్లి సాయికుమార్,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి కి,శేరి నవీన్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, కొండాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి,బీజేవైఎం నాయకులు రాము యాదవ్, సంపత్ ఇతరులు పాల్గొన్నారు.

# నెక్నంపూర్‌లోని ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువును కాపాడాలి

**డ్రైనేజీ, మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి**

**మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాక**

**స్థానిక నాయకులతో కలిసి ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువును పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**





**రాజేంద్రనగర్, ఆగష్టు 06 (ప్రజా జ్యోతి)** నెక్నంపూర్ లోని ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువును కలుషితం కాకుండా కాపాడాలి మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ నెక్నాపూర్ లోని ఇబ్రహీంబాగ్ పెద్ద చెరువు చుట్టూ ఉన్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయాన్ని సేకరణ నిమిత్తం చెరువు ను పరిశీలించి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రికార్డుల ప్రకారం ఈ పెద్ద చెరువు 400 ఏళ్లకు పైచిలుకు చరిత్ర కలిగి న నాటిది అన్నారు. 99 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పెద్ద చెరువు ప్రస్తుతం పూర్తిగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నివసించే లక్షలాదిమంది ప్రజలు ఇళ్ల నుంచి వెళ్లే డ్రైనేజీ మురికి నీరు అంతా చెరువులోకి వెళ్లడం వల్ల చెరువు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ ప్రాంతంలో కొంత మేరకు ఆక్రమణలకు గురైంది అన్నారు. గతంలో చెరువు సుందరీ కరణ, వాకింగ్ ట్రాక్స్, మురికి నీటి శుద్ధి కేంద్రం లాంటి పనుల కోసం నిధులు మంజూరైన పనులు చేయకపోవడం వల్ల చెరువు పూర్తిగా మురికి కూపంలో మారింది అన్నారు. చెరువులో మురికి నీరు చెత్తాచెదారం చేరడం వల్ల వచ్చే దోమల బెడతతో డెంగ్యూ, మలేరియా లాంటి అనేక రోగాల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద చెరువులో కలుషిత డ్రైనేజీ నీరు కలవకుండా శుద్ధి చేయడం లేక మురుగనీరు చెరువులో కలవకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురికి నీటిని నేరుగా మూసి దగ్గర కలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పద్మారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధనరాజ్, గడ్డమీది నరేందర్, బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్, మహమ్మద్ అరిఫ్, యానాల కిరణ్, సుమనళిని, సుమన్, అరిఫ్, బాబురావు, కందాడ ప్రవీణ్ కుమార్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయంగా ఈటలను ఎదుర్కోలేక కుట్ర  చేస్తున్నారు



**ఘట్ కేసర్, ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి)** మేడ్చల్ నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు,తెలంగాణలో 420 హామీలు,6 గ్యారంటీలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాటిలో ప్రధానమైనది కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించిన అవినీతిని వెలికి తీయడం వారిని శిక్షించడమ న్నారు, కానీ రాజకీయ పదవీ కాంక్ష తప్ప పరిపాలనతో ప్రజల జీవితాలను బాగు పరచాలనే బుద్ధి మాత్రం లేదనిఅహంకార, విచ్చలవిడి అవినీతికి పరాకాష్ట అయిన కేసీఆర్ కుటుంబాన్ని అటు తర్వాత అంతకన్నా పది రెట్లు అసమర్థుడు రేవంత్ రెడ్డి పాలన చూసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పతాక స్థాయిలో పనిచేసిన బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ పై బట్ట కాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్న నీచుడు రేవంత్ రెడ్డి అన్నారు,రేవంత్ తప్పులను ప్రశ్నిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న బీజేపీ ని ఈటల రాజేందర్ ని ఉత్తుత్తి లీకులతో ప్రజల్లో బద్నాం చేసే కుట్ర మాత్రమే నన్నారు,దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వంలో అయినా నిర్ణయాలు మంత్రివర్గ ఉమ్మడి బాధ్యతగా ఉంటాయి,రాజ్యాంగంలో ఆర్టికల్ 164(2) ఇదే అంశాన్ని స్పష్టం చేస్తుందన్నారు- మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి నాటి కేసీఆర్ నేటి రేవంత్ రెడ్డి మంత్రి సహచరుడు తుమ్మల నాగేశ్వరరావు  సభ్యులే ఆయనను విచారణ కమిటీకి ఎందుకు పి లవలేదన్నారు,ప్రముఖ నటుడు సూర్య నటించిన సినిమా సింగం సినిమాలో బైట ప్రపంచానికి బద్ద శత్రువులుగా కనిపించే ఇద్దరు విలన్ల లోలోపల ఒక్కటే,అదే విలన్ల పాత్ర ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మరియు కేసీఆర్ పోషిస్తూ ప్రజల్ని మభ్య పెడుతూ పబ్బం గడుపుకుంటు న్నారని ఇవి మానుకోవాలన్నారు,

ఈ సమావేశంలో బిజెపి సినియర్ నాయకులు కాలేరు రామోజి  మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ అద్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మల్లిఖార్జున్, జైపాల్ రెడ్డి, ఘట్కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు, ఓబిసి మోర్చ అధ్యక్షులు సత్యనారాయణ, మరియు స్థానిక బిజెపి నాయకులు మచ్చేందర్ రెడ్డి మహేష్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఏడు తలకాయల మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ఏడు తలకాయల మైసమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్, అనాజ్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ ఏళ్ల అలివేలు బాల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి ఆయనను సాధారంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి అనాజ్ పూర్ గ్రామంలోని భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి విచ్చేసిన భక్తుల కోసం ఏళ్ల అలివేలు బాల్ రెడ్డి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వంశపారంపర్యంగా శ్రీశ్రీశ్రీ ఏడు తలకాయల మైసమ్మ అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో తమ గ్రామం సుభిక్షంగా ఉందన్నారు.భక్తులందరూ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆత్మ సంతృప్తిని అందించిందన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

### చేవెళ్లలో ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**చేవెళ్ల ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు హాజరయ్యారు. జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సేవలను గుర్తు





చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని వివిధ పార్టీల నేతలు కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి, ధృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరవలేరని, ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలు వెలకట్టలేని, ఆయన అందరి హృదయాలలో సిర్థస్థాయిగా నిలిచిపోయినట్లు చెప్పారు. జయశంకర్ ఆశయాల సాధనకు చిత్త శుద్ధితో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత తరాలకు మార్గదంŚకాలుగా నిలుస్తాయని చెప్పారు. దురదృష్టవశాత్తు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని చూడకుండానే ఆయన మన మధ్య లేకుండా పోవడం బాధకరమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి వ్యాప్తి చేయడంలో కఠోర శ్రమ చేసిన ప్రొఫెసర్ జయశంకర్ పేరు చరిత్రపుటలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంతరెడ్డి, క్రిష్ణమోహన్, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాస చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.శంభు లింగాచారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు వి. ఆనంద్ చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు లింగాచారి, మోనాచారి, మాణిక్యచారి, యాదగరిచారి, రామయ్యచారి, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వసతిగృహాలు నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్

### వసతి కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

**చేవెళ్ల ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కళాశాల విద్యార్థినిలకు, ఎస్సీ బాలుర నూతన వసతి గృహాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కళాశాల విద్యార్థినిలకు ఎస్సీ బాలురకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ. 2018 సంవత్సరంలో చేవెళ్లకు ఎస్సీ బాలికల బాలుర కళాశాల హాస్టల్స్ మంజూరు అయినప్పటికీ నూతన భవన నిర్మాణంకు అతిగతి లేక అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని లెఖలో పేర్కొన్నారు.






హాస్టల్ కు ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక యజమానులు హాస్టల్స్ నిర్వహణకు భవనాలను ఇవ్వకపోవడం లేదన్నారు. దీంతో మంజూరైన హాస్టల్స్ మూతపడే ప్రమాదం ఉందని చెప్పారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన ఎస్సీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలను నిర్మించాలని ఎస్ ఎఫ్ఐ డిమాండ్ చేశారు. కళాశాల వసతి గృహాలు నిర్మించకపోవడం వల్ల ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చాలావరకు విద్యకు దూరమయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూతన భవనాలు నిర్మించాలని కోరారు. చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఎందుకు ఎస్సీ బాలురు బాలికల సమస్యలు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన కళాశాల వసతి గృహాలు నిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మాల చందు, మణి గౌడ్, భరత్, సాయి చరణ్, వినీత్, సన్నీ గౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ వెంకటేశంకు డాక్టరేట్ ప్రధానం




### సామాజిక సేవలను గుర్తించి డాక్టరేట్ బహుకరణ

### డాక్టరేట్ ను ప్రధానం చేసిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్

**యాచారం, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** సమాజ హితం కోరి చేసే సేవలకు గాను నందివనపర్తి జెడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వెంకటేశంకు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. అక్షర సంక్రాంతి, అనియత విద్య, అక్షర భారతి, అనేక కార్యక్రమాల ద్వారా నిరక్షరాస్యులకు విద్యను అందించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాల ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తూనే అకుంటిత దీక్షతో చదువును కొనసాగిస్తూ వెంకటేశం ప్రతిభతో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వెంకటేశం సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, సహజ వనరుల సంరక్షణతోపాటు కరోనా పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు, ఇతర అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అనేక అవార్డులు, సత్కారాలు పొందారు. వెంకటేశం కృషిని గుర్తించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆలూరి విల్సన్ ఆయనకు డాక్టరేట్ ను ఎంపిక చేశారు. ఈసీ మెంబర్ డాక్టర్ చింతకుంట మాణిక్ రావు ఇతరులు పాల్గొని డాక్టరేట్ ను బహుకరించారు. డాక్టరేట్ పొందడం సంతోషంగా ఉందని డాక్టరేట్ ప్రదానంతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల బాధ్యతను మరింతగా పెంచిందని వెంకటేశం అన్నారు. కార్యక్రమంలో స్కూల్ లైఫ్ చిత్ర యూనిట్ ప్రముఖ సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్‌లో పది రోజులలో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి

**బండి రమేష్ సూచనతో డీసీకి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు గాదె శివ చౌదరి, లక్ష్మయ్య**

**వర్షాలు తగ్గగానే పనులను ప్రారంభిస్తాం... డీసీ**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి 114వ డివిజన్ గోపాల్‌నగర్‌లో పాడైపోయిన 40 ఫీట్ల రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం దొరకనుంది. గత కొన్ని నెలలుగా ఈ ప్రధాన రహదారి గుంతలు, మట్టి, మురికితో పూర్తిగా దెబ్బతిని స్థానికుల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు రెండు చక్రాల వాహనాలు జారిపడి ప్రమాదాలు జరగడంతో కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ఆయన సూచన మేరకు కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య మంగళవారం జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్‌ను స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు. గోపాల్‌నగర్ 40 ఫీట్ల రహదారిని పూర్తిగా కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉందని వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్, వర్షాలు తగ్గిన వెంటనే పది రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కాలనీలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇప్పటికే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త రహదారి నిర్మాణంపై హామీ రావడంతో గోపాల్‌నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఫెడరేషన్ క్రాఫ్ట్ కార్మికులు పనిచేయుటకు సిద్ధంగా ఉన్నారు

**తెలంగాణ ఫెడరేషన్ అధ్యక్షులు వడ్డే కరుణాకర్ రెడ్డి, తదితరులు**



**సనత్ నగర్,ఆగస్టు6(ప్రజాజ్యోతి) :** చిత్రపరిశ్రమలో కార్మికుల జీతాల పెంపు విషయమై కొనసాగుతున్న నిరసనలపై తమకు ఎలాంటి సమాచారం లేదని అలాగే అట్టి నిరసనలు, ధర్నాలకు తమకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలిపింది . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఫెడరేషన్ అధ్యక్షులు వడ్డే కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చలనచిత్ర పరిశ్రమలో జరుగుతున్న నిరసనలకు, మా కార్మిక ఫెడరేషన్ కి ఎలాంటి సంబంధం లేదన్నారు. సదరు నిరసనలకు సంబంధించి ఎలాంటి సమాచారం మా దృష్టికి రాలేదన్నారు. మా చాంబర్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారితో అనుసంధానమై ఉన్నామన్నారు. చలనచిత్ర నిర్మాత మండలి వారితోనే మేము కలిసి పని చేస్తామన్నారు. తెలంగాణ ఫెడరేషన్ కు చెందిన అన్ని విభాగాల క్రాఫ్ట్ సభ్యులు (కార్మికులు ) పనిచేయుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న వివాదాన్ని తెలంగాణ కార్మిక శాఖ కమిషనర్ ఆఫ్ లేబర్ కు మరియు తెలంగాణ ఎఫ్ డి సి. వారికి. ఆల్ ఇండియా ఖాన్ ఫ్రేడేషన్ వారికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వడ్డే కర్ణాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ హెచ్ మూర్త ట్రెజరర్ వి ఠాగూర్ , మేకప్ యూనియన్ ప్రెసిడెంట్ జి ఆర్ పి రఘు, కార్పెంటర్ యూనియన్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**సిపిఐ మండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్**

**జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య**

**మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ ఆగస్టు 19 నుంచి 22 మహాసభ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గోడ పత్రికను సిపిఐ మండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజలు,కార్మికుల సమస్యలు మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం జరగవలసిన కార్యక్రమాలు, భవిష్యత్ పోరాటాలు అనేక విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి మహాసభ ఒక వేదికగా జరుగుతా ఉంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య , మండల సహాయ కార్యదర్శి బ్రాహ్మచారి, మహేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి ఆర్. రమేష్, కందుకూరు మండల సహాయ కార్యదర్శి రామచంద్రయ్య, పులిమక్త గ్రామ కార్యదర్శి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 4 రోజుల పాటు మైనింగ్ ఎక్స్పో

**కోల్ కత్తాలో జరగనున్న కార్యక్రమం**

**సోమాజిగూడ,ఆగస్టు6(ప్రజాజ్యోతి) :**

అంతర్జాతీయ మైనింగ్, లోహాలు, ఖనిజాల ప్రదర్శనను అక్టోబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఎంజిఎంఐ, టాఫ్కాన్ సంస్థలు తెలిపాయి. నాలుగు రోజుల పాటు కోల్కతాలో జరగనున్న ఈ కార్యక్రమంలో కీలక ఖనిజ వెలికితీత వ్యూహాలను, ముఖ్యంగా అర్జెంటీనాలో కొనుగోలు చేసిన ఐదు లిథియం బ్లాకులను చర్చించనున్నట్లు వెల్లడించాయి. మైనింగ్, తయారీ రంగాలలో భారతదేశాన్ని ప్రపంచ కేంద్రంగా నిలపడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి లక్ష్యంగా పెట్టుకుందని తెలిపాయి. దీనికి కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరు కానున్నారని వెల్లడించాయి. 25 దేశాల నుండి 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 100 మంది స్పీకర్లు పాల్గొంటారని తెలిపాయి.